

నిర్మల్‌చైన్‌గేట్ : మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి గజమాల వేస్తున్న నాయకులు



సోన్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సారంగాపూర్ : కౌట్ల(బీ)లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

# బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మవద్దు

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- నిర్మల్‌లో మంత్రి అల్లోల ప్రచారం
- అడుగడుగునా ప్రజల స్వాగతం
- ఊరూరా ప్రచారం ముమ్మరం



నర్సాపూర్(జీ) ; ప్రచారంలో పాల్గొన్న నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 24 : బీజేపీ కాంగ్రెస్ హామీలను నమ్మితే మనం ఆగమైతమని, అభివృద్ధి కుంటుపడుతుందని నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంజులాపూర్, వెంకటాపూర్, శాంతినగర్, వార్డుల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రికి ఘన స్వాగతం పలికారు. రోడ్‌షో, ఇంటింటా ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా కాలనీల్లో మంత్రి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బీజేపీ, కాంగ్రెస్‌కు అప్ప గిస్తే మన బతుకులు ఆగమైతాయనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పాలనను గుర్తు తెచ్చుకుని ఆలోచించాలన్నారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పినా నిర్మల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మరోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్, గ్రంథాలయ ఛైర్మన్ ఎర్రవోతు రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారు గొండ రాము, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**సారంగాపూర్‌లో నేతల ప్రచారం**

సారంగాపూర్, నవంబర్ 24 : మండలంలోని జామ్ చిన్నూర్, పెద్దూర్, కౌట్ల(బీ) తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మరింత అభివృద్ధి జరుగాలంటే కారుగుర్తుకు ఓటువేసి ఇంద్రకరణ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రైతు బంధు సమితి మండల కో–ఆర్డినేటర్ ఇప్ప మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముడుసు సత్యనారాయణ, నాయకులు కండెల భోజన్న, ముద్రం దినేశ్, ముండల రమేశ్, పాల వీరన్న, చిన్నొళ్ల నర్సయ్య, అడెల్లు, రాములు, మంత్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**సోన్‌లో..**

సోన్, నవంబర్ 24 : నిర్మల్ మండలం కొండాపూర్, రత్నాపూర్‌కాండ్లీ, కడ్తాల్, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్, నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి . ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి సంపత్‌రెడ్డి, సర్పంచ్‌లు నవాత్ గంగాధర్, లావణ్య శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, బర్మ గంగాదాస్, భీమేశ్, తదితరులు పాల్గొన్నారు. సోన్ లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దాసరి శ్రీనివాస్, ప్రసాద్, రవి, శానం గంగాధర్, ఆరె రాము, తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రకరణ్‌రెడ్డి సార్ వెంట మేము...**

సోన్, నవంబర్ 24 : మేమంతా బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సార్ వెంట మేము ఉంటామని విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కలిసి నిర్మల్‌లోని మంత్రి నివాసంలో యువ నాయకులు అల్లోల గౌతంరెడ్డి సమక్షంలో చేరారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కృష్ణకాంత్, ఉపాధ్యక్షుడు బీ రాజశేఖర్, కోశాధికారి ప్రవీణ్, సభ్యులు ఆనంద్, మురళి, లక్ష్మణ్, నర్సయ్య, శంకర్, చిన్నరాజు, కుమార్, నిఖిల్, శ్రావణ్ నవదీప్, రాజేశ్, జగదీశ్, సిద్ధు, గ్రామ నాయకులు కిరణ్, సాయన్న, రాజేశ్వర్, నర్సయ్య, భూమేశ్, రమేశ్, సాగర్, దయాకర్, రమేశ్, సాగర్, దయాకర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

**సాంగ్వీలో..**


దిలావర్‌పూర్ నవంబర్ 24 : అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సుభాష్‌రావు పేర్కొన్నారు. సాంగ్వీ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మోడల్ ఈవీఎంలతో ప్రజలకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు విఠల్, వినోద్, రవి,. నవీన్ అనిల్ తదితరులున్నారు.

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), నవంబర్ 24 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ రాంరెడ్డి కోరారు. జడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు కొండ్ర రమేశ్, కట్కం దత్తాద్రి, గోపిడి గంగారెడ్డి, శంకర్, కందగిరి మహేందర్, బర్కుంట గంగారాం, బర్కుంట రాము, అమరేందర్, చింటు, ఫసి, రాము, జాబీర్, జుబీర్, ప్యాట్ల రాజేశ్వర్, దొర రాజు పాల్గొన్నారు.



నిర్మల్‌చైన్‌గేట్ : మంత్రి ప్రచారానికి భారీగా తరలివచ్చిన మహిళలు



దిలావర్‌పూర్ : సాంగ్వీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

# బీఆర్ఎస్‌తోనే దళితుల సంక్షేమం



మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 24 : బీఆర్ఎస్‌తోనే దళితుల సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర మాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు పథకంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. కేసీఆర్ వల్లనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాల జేఏసీ బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నదని, అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. వర్కింగ్ చైర్మన్ నల్లాల కనకరాజు, వైస్ చైర్మన్ టీ అనిల్, జీ మాధవ రావు, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమర వేణి నర్సాగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జనరల్ అబ్జర్వర్ రవిరంజాన్ కుమార్

నిర్మల్ టౌన్, నవంబర్ 24 : ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ రవిరంజాన్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మైక్రో అబ్జర్వర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ రోజున చేపట్టే విధి విధానాలపై వారికి సూచనలు, సలహాలు అందించారు. నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని తెలిపారు. విధుల పట్ల క్రమశిక్షణతో పారదర్శకంగా నిర్వహించాలని, ఓటరు లిస్టుల వారి పేర్లందరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. బూత్‌లో ప్రతి అంశాన్ని పరిశీలన చేసి మైక్రో అబ్జర్వర్లు ఈనెల 29న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు హాజరుకావాలని కోరారు. అదేరోజు సాయంత్రం మాక్ పోలింగ్ నిర్వహించి ఎన్నికల పోలింగ్ తీరును పరిశీలించాలన్నారు. పీవో ఒక్కరికే సెల్ ఫోన్ అనుమతి ఉంటుందని ఇతరులకు ఫోన్ అనుమతి ఉండదని తెలిపారు. ఎప్పటికప్పుడు అన్ని వివరాలను నమోదు చేసి ఈవీఎంలను ప్రాపర్‌గా సీల్ చేయాలని 17ఏ, 17సీ ఏజెంట్లు పరిశీలన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.